పరిగెత్తాలి అనుకుంటే
తరుముకుంటూ
పరిగెత్తు
నిలబడాలి అనుకుంటే
ఎదిరించి
నిలబడు

netisudiksha.online

# నేటి సుదీక్ష

సమాజానికి సరైన దృక్పథం

SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**


తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలలా రిపోర్టర్గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333

హనుమకొండ సంపుటి 01 సంచిక 58 శుక్రవారం ,జూలై 17, 2026, పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

### గోదావరి నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో

# వినియోగంలోకి తెస్తాం



**హైదరాబాద్ :** సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పుష్కలంగా అందిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గోదావరి జలాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి భట్టి విక్రమార్క క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గోదావరి జలాల వినియోగానికి సమగ్ర కార్యాచరణ : గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క వివరించారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించే విధంగా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,500--8,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు. ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిం జరిగినప్పటికీ అనేక ప్రాజెక్టులు ఇంకా వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై సుమారు రూ.27,500 కోట్లు వ్యయం జరిగినట్లుగా ఉత్తమ్ వివరించారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

### వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర

# కార్యాచరణ సిద్ధం చేస్తాం



**హైదరాబాద్, జులై 16 :** వర్షాభావాన్ని ఎదుర్కొనే ందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్నినోపై రాష్ట్ర తొలి శాస్త్రీయ కంటింజెన్సీ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు. ఈరోజు సచివాలయంలో ఈ ప్రణాళికను విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఆయా మండలాలు, జిల్లాల వారీగా వర్షపాతం లోటు వివరాలు అందజేయాలని అధికారులకు సూచించారు. ౦ందు నెలల వాతావరణ అంచనాల ఆధా రంగా కార్యాచరణ రూపొంది స్తామని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. ఐఎండీ సమాచారంతో రోజువారీ వాతావరణ పరిస్థితులను పర్యవేక్షి స్తున్నామని వెల్లడించారు. రైతులకు పంటల ఎంపిక, నీటి వినియోగంపై శాస్త్రీయ సూచనలు అందజేస్తామని చెప్పారు. ఆయా పంట నష్టాల నివారణకు అన్ని శాఖల సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఎల్నినో ప్రభావంపై ముందస్తు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ

# విమానాశ్రయం ప్రారంభం



**ఢిల్లీ, జులై 16 :** విమాన ప్రయాణికులను దోపిడీ చేసే స్థాయిలో ధరలు పెరిగితే కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకుంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రయాణికులపై భారం పడనివ్వబోమని పేర్కొన్నారు. (గురువారం) ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ ఆధ్వర్య ంలో ఉడాన్ 2.0 వర్క్షాప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఉడాన్ 2.0తో మరో పదేళ్ల పాటు ప్రాంతీయ విమానయానానికి ప్రయోజనం కలుగుతోందని రామ్మోహన్ తెలిపారు. ప్రాంతీయ విమాన యాన అనుసంధానాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఉడాన్ పథకాన్ని మరో పదేళ్ల పాటు పొడిగించిందని వెల్లడించారు. జులై 4వ తేదీన జోధ్పూర్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉడాన్ పథకాన్ని ప్రారంభించారని ప్రస్తావిం చారు. 1.66 కోట్ల మంది ప్రయాణికులు ఉడాన్ పథకం ద్వారా ప్రయోజనం పొందారని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో ఉడాన్ పథకాన్ని అమలు చేయడానికి కేంద్రం రూ. 29 వేల కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. రాబోయే పదేళ్లలో 100 కొత్త విమానాశ్ర యాలు, 200 కొత్త హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని రామ్మోహన్ పేర్కొన్నారు.

### అమెరికాలో హైదరాబాద్

## యువకుడిపై దాడి

**అమెరికాలో ప్రవాస భారతీయుల భద్రతపై మరోసారి ఆందోళనలు - హైదరాబాద్కు చెందిన సయ్యద్ సోహైలుద్దీన్పై దాడి**

**అమెరికా :** అమెరికాలో ప్రవాస భారతీయుల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. యుటా రాష్ట్రం సాల్ట్లేక్ కౌంటీలోని వెస్ట్వ్యాలీ సిటీలో ఉన్న ఒక షాపింగ్ మాల్లో హైదరాబాద్కు చెందిన సయ్యద్ సోహైలుద్దీన్పై ఓ దుండగుడు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. అసలేం జరిగిందంటే? : హైదరాబాద్ నగరానికి టోలిచౌకి ప్రాంతానికి చెందిన సయ్యద్ సోహైలుద్దీన్కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా అమెరికాలో జీవనం సాగిస్తున్నారు. సయ్యద్ సోహైలుద్దీన్ వెస్ట్వ్యాలీ సిటీలోని ఒక మాల్లో ఉద్యోగం చేస్తున్నారు. ఎప్పటిలాగే సోహైల్ విధుల్లో ఉండగా, అక్కడికి వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి ఒక్కసారిగా ఆయనపై దాడికి దిగాడు.నిలకడగా ఉన్న సోహైల్ ఆరోగ్య పరిస్థతి : ఇది అప్రమత్తమై సోహైల్?ను కాపాడారు. దాడికి పాల్పడిన నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి ఒక ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు.

### కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను

# నాశనం చేశారు



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 16** కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఅఅఅర్వతీ ఝఎ ఖబఝతీ =వుఎఎ) తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.సీతారామసాగర్ ప్రాజెక్ట్ను పూర్తి చేస్తాం..సీతారామసాగర్ ప్రాజెక్ట్ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్లో ఉన్న ఫౌండేషన్ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్దే అని ఎద్దేవా చేశారు.

### రైతులకు కరెంట్ ఇవ్వకపోగా భూములపై


# ట్యాక్స్ వేస్తారట




**హైదరాబాద్:** రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మూయ కుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది మీరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ. రైతులకు నీరందంచండి. కరెంట్ ఇవ్వండి.విద్యుత్ సామర్థ్యం ఉన్నది.. విద్యుత్ ప్లాంట్లు ఉన్నయి. బొగ్గు లేక విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. దృష్టి పెట్టండి అని ప్రభుత్వాన్ని ముల్లు కట్టె పెట్టి నిద్రలేపుతున్నాం. మీకు విష యాలు చెబుతున్నమన్నారు. రాజకీయాలు చేయ డం మీరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచ ండి. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్ రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కమీషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు-వాతలు తప్ప ఏమీ లేవన్నారు.

### డ్యుకేషన్ జిహాద్పై సీఎం రేవంత్

# సమాధానం చెప్పాల్సిందే



**హైదరాబాద్:** సైదాబాద్లోని సక్సెస్ స్కూల్ ఘటనపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందంటూ ఆయన మండి పడ్డారు. ఇందుకు పాతబస్తీ సైదాబాద్లోని సక్సెస్ స్కూల్ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి కల్మా, సూరా అల్-ఫాతిహాలను చదివి రావాలని హోమ్వర్క్గా ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్' అని, రేవంత్ చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు.

### పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట-

# ఇద్దరు మృతి



**ఒడిశా:** గురువారం ప్రారంభమైన జగన్నాథుని రథయాత్రలో అపశ్రుతి జరిగింది. యాత్ర ప్రారంభమైన కొద్దిసేపటికే తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అయితే, మృతులకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో గ్రాండ్ రోడ్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట జరిగిన సమయంలో దాదాపు 120 మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడినట్లు ప్రాథమిక సమాచారం. ప్రత్యేక సహాయ యూనిట్- బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అస్వస్థతకు గురైన భక్తులను చికిత్స నిమిత్తం పూరీ మెడికల్ ఆసుపత్రికి తరలించాయి. పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని ఉత్సవానికి హాజరవుతున్న యాత్రికుల భద్రతను పర్యవేక్షించేందుకు అత్యవసర ప్రతిస్పందన చర్యలను ముమ్మరం చేశామని అధికారులు వెల్లడించారు.మరోవైపు, పూరీలో వార్షిక రథ యాత్రను రాజు దివ్యసింగ్ దేవ్ 'ఛెరా పహన్రా' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సంప్రదాయం ప్రకారం వెండి పల్లకిలో ఆలయానికి చేరుకున్న రాజు రథాలపై ఆసీనులైన దేవుళ్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పూజారులు మంత్రోచ్చారణ చేస్తుండగా ఆయన జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర రథాలపై బంగారు చీపురుతో ఊడ్చే క్రతువును నిర్వహించారు. శ్రీక్షేత్ర గోవర్ధన పీఠానికి చెందిన జగద్గురు శంకరాచార్యులు దివ్య రథాలపై ఉన్న దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం లక్షలాది భక్తుల జయజయ ధ్వానాల నడుమ రథయాత్ర సాగింది.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జూలై 17, 2026



# హైదరాబాద్ మెట్రో రెండో దశ - కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో పడని ముందడుగు

**హైదరాబాద్:** నగర ప్రజల జీవనాడి మెట్రో మొదటిదశ పూర్తయిన 2020 ఫిబ్రవరి తర్వాత రెండోదశకు సంబంధించి వ్యవహారం నత్తనడక తీరును తలపిస్తోంది. వ్యవహారమంతా కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ వ్యవహారం ఒక బంతి ఆటలా మారిందిం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండోదశ డీపీఆర్(సమగ్ర ప్రాజెక్టు నివేదిక)లను దిల్లీకి పంపగా కొర్రీలు వేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా సాగదీస్తోంది. ఒకసారి మెట్రోలైట్(ఈ-బీఆర్టీఎస్), మరోసారి ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్టీఎస్) అంటూ సమయం వృధా చేస్తోందనే విమర్శలు వినపడుతున్నాయి.నాడు జాప్యం : మొదటిదశ మెట్రో పూర్తి కావొస్తుండంతో రెండోదశ ప్రతిపాదనలను కేంద్రానికి పంపేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాత్సారం చేసింది. రెండోదశలో నాగోల్ నుంచి ఎల్బీనగర్ 5 కిలో మీటర్లు, లక్డీకాపూల్ నుంచి గచ్చిబౌలి-కొండాపూర్-మియాపూర్ చౌరస్తా(పాత మెట్రోని కలుపుతూ), బీహెచ్ఈఎల్ వరకు 26 కిలో మీటర్లను ప్రతిపాదించారు. డీపీఆర్లు సిద్ధమైనా నాడు కేబినెట్



ఆమోదానికే బీఆర్ఎస్ ప్రభుత్వం నెలల తరబడి సమయాన్ని తీసుకుంది. ఎన్నికలు సమీపించడంతో హుటాహుటిన 2022 చివరలో కేంద్రానికి డీపీఆర్లను పంపారు. 2023లో సవరించిన డీపీఆర్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం పంపింది. రెండు మార్గాలు కలిపి నాటి అంచనా వ్యయం రూ.8,453 కోట్లుగా చూపారు. అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ మార్గంలో ప్రయాణికులు లేరని కేంద్రం అనుమతి పెండింగ్లో పెట్టిందని అధికారులు చెబుతున్నారు. తెరమీ దకు కొత్తగా మెట్రోలైట్ : రూ. 6,250 కోట్ల అంచనా వ్యయంతో రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల మార్గానికి మాజీ సీఎం కేసీఆర్ 2022 డిసెంబరు 9న శంకుస్థాపన చేశారు. దీనికి కేంద్రం నుంచి అనుమతి లభించలేదు. ప్రత్యామ్నాయంగా మెట్రోలైట్ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో కేపీ హెచ్బీ నుంచి కోకాపేట వరకు మెట్రో లైట్(ఎలివేట్-బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్)ను కొత్తగా తెరమీదకు తీసుకొచ్చారు. ఈ ప్రతిపాదనలను కేంద్రం పక్కన పెట్టేయడం గమనార్హం.నేడు వెంటపడుతున్నా : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పగ్గాలు చేపట్టి రెండోదశ మెట్రో విస్తరణలో పలు మార్పులు, చేర్పులను చేసింది. తొలుత ఐదు కారిడార్ల డీపీఆర్లను కేంద్రానికి 2024లో సమర్పించారు. బడ్జెట్ పెట్టి నిధులు కేటాయించాలని కోరారు. ఇందులో పాతబస్తీ మెట్రో కూడా కలిసే ఉంది. అనుమతి రాకముందే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 2024 మార్చి 8న శంకుస్థాపన కూడా చేశారు. ఫోర్త్సిటీ(భారత్ ఫ్యూచర్ సిటీ)తో ప్రజల డిమాండ్ల మేరకు శామీర్పేట, మేడ్చల్ కారిడార్లను కలిపి మరో మూడు కారిడార్లను జోడించారు.ఫోర్త్సిటీకి మెట్రో రెండోదశ నుంచి మినహాయించాలని కేంద్రం సూచించడంతో దానిని మూడోదశకు చేర్చారు. ఒకే యాజమాన్యం కిందనే మెట్రోరైలు ఉండాలని సూచించడంతో మెట్రోరైలు మొదటిదశకు సంబంధించి ప్రైవేట్ సంస్థ ఎల్అండ్టీ నుంచి పూర్తి వాటాను కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రత్యామ్నాయాలు తెర పైకి : మెట్రో ప్రత్యామ్నాయంగా ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్టీఎస్) పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. దీని వల్ల భారీగా ఖర్చు తగ్గుతుందని సూచించింది. కిలోమీటర్కు ఒక స్టేషన్ ఉండే సిటీలో ర్యాపిడ్ రైల్ ఎలా సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. మెట్రో రెండోదశ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ జాయింట ప్రాజెక్ట్గా ఉంటే వేర్వేరు యాజమాన్యాలు అవుతాయి. సమస్య తలెత్తకుండా రెండోదశను సైతం రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో చేపడుతుందని దానికైనా అనుమతి ఇవ్వాలని కోరుతోంది.

# సైబర్ బాధితులకు డబ్బు రీఫండ్ మరింత సులభతరం

**హైదరాబాద్** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొ ట్టుకున్న బాధితులకు ఉపశమనం కలిగించేలా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ తరహా సైబర్ మోసాలకు గురైన బాధితులు వారి సొమ్మును తిరిగి పొందేందుకు ఏర్పాటు చేసిన నేషనల్ సైబర్క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ)ను మరింత సులభతరం చేసినట్లు వివరించింది.



ఇకపై సైబర్ నేరాలకు గురైన బాధితులు వారి అభ్యర్థనలను మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)లోనే నమోదు చేసుకో వాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచాలకులు శిఖా గోయల్ వెల్లడించారు. దీని ద్వారా బాధితులకు వేగంగా రీఫండ్ చేయొచ్చని తెలిపారు. బాధితులకు వెంటనే చెల్లించేలా : ప్రస్తుతం చాలా మంది సైబర్ బాధితులు సకాలంలో ఎన్సీఆర్పీలో ఫిర్యాదు చేస్తున్నారు. దీని ద్వారా ఆ కాజేసిన సొమ్ము నేరగాళ్ల ఖాతాలో జమ కాకుండా ఇన్వెస్టిగేటివ్ అధికారులు దాదాపుగా అడ్డుకోగలుగుతున్నా రు. అయితే, గతంలో ఇలా జప్తు చేసిన డబ్బును తిరిగి బాధితులకు చెల్లించే ప్రక్రియ న్యాయస్థానం ద్వారా జరిగేది. దీనికి చాలా సమయం పట్టేది. ఇందుకు పరిష్కారంగా ఎన్సీఆర్పీని తీసుకొచ్చారు. ఇప్పుడు ఈ పోర్టల్ను మరింత సులభతరం చేసేలా మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులోనే పొందుపరచాలి : సైబర్ బాధితులు పోర్టల్లో ఫిర్యాదు చేసిన తర్వాత చేయాల్సిన ప్రక్రియ గురించి శిఖా గోయల్ వివరించారు. బాధితుల సొమ్ము నేరగాళ్ల ఖాతాల్లోకి చేరేకుండా, ఆ లావాదేవీని నిలిపివేసిన (ఫ్రీజ్) సందర్భాల్లో... ఎంఆర్ఎంలో మాత్రమే వారి వివరాలు పొందుపరచాలని ఆమె సూచించారు. దీనిపై మరిన్ని సందేహాలు నివృత్తి చేసుకోవానుకుంటే పరిధి పోలీస్? స్టేషన్?నుగానీ లేదా కేసు దర్యాప్తు అధికారినిగానీ సంప్రదించాలన్నారు.?

# గ్యాంగ్ రేప్ కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు

**జగిత్యాల:** సభ్యసమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై జరిగిన సామూహిక లైంగిక దాడి కేసులో జగిత్యాల జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ అమానవీయ ఘటనకు పాల్పడిన ఐదుగురు కామాంధులను దోషులుగా నిర్ధారిస్తూ.. వారికి జీవితఖైదు శిక్ష వేసింది. అలాగే ఒక్కొక్కరికీ రూ.20 వేల జరిమానాను కూడా వేసింది. అంతేకాకుండా బాధిత బాలికకు రూ.12 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.పోలీసు రికార్డులు, కోర్టు వివరాల ప్రకారం.. మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 అక్టోబర్ నెలలో ఒక బాలికపై ఐదుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు



అప్పటి మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సదాకర్ రంగంలోకి దిగి నిందితులైన 22 ఏళ్ల లోకిని రాజేశ్, 21 ఏళ్ల దారంగుల సాయికుమార్, 19 ఏళ్ల మొగిలిపాక అనిల్, 19 ఏళ్ల కుంచెపు శివ, 22 ఏళ్ల కుంచెపు వెంకటేశ్లపై పోక్సో చట్టంతో పాటు పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులందరినీ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# సర్ ప్రక్రియలో వేధిస్తున్న మారు పేరు ముప్పు

**హైదరాబాద్ :** ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న సర్ ప్రక్రియ పలువురు ఓటర్లకు తలనొప్పి తెచ్చిపెడుతోంది. ప్రధానంగా సింగరేణిలో దశాబ్దాల కింద మారు పేరుతో ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం జీవించి ఉన్న వారిలో చాలా మంది ఓటు హక్కు కోల్పో యే ప్రమాదం నెలకొంది. ఇలా పేరు మార్చు కొని కొలువు చేసి, పదవీ విరమణ పొంది తమ స్వగ్రామాల్లో ఉంటూ సొంత పేరుతో చెలామణి అవుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం ఏర్పడింది. సుమారు పాతిక వేల మంది వరకు : 1970 నుంచి 1990 మధ్య కాలంలో టెక్నాలజీ అంతలా అభివృద్ధి చెందలేదు. ఈ సమయంలో సింగరేణిలో జనరల్ మేనేజర్ (జీఎం) స్థాయిలోనే ఉద్యోగాలు కల్పించే వెసలుబాటు ఉండేది. దీంతో అక్కడ చాలా మంది ఇతరుల పేర్ల మీద కొలువుల్లో చేరారు. సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య 2001 నాటికి లక్ష మందికిపైనే. ప్రస్తుతం ఇది 40 వేలకు తగ్గిపోయింది. పదవీ విరమణ పొందిన వారిలో ప్రస్తుతం 10 వేల




మంది జీవించి ఉండగా, వారి కుటుంబ సభ్యులతో కలిపి 25 వేలకు చేరుతోంది.పేర్లు ఎందుకు మార్చుకున్నారంటే : అప్పట్లో బొగ్గు టబ్బుల చక్రాలు, ఇసుక బస్తాలు ఎత్తడం, పరుగు పందెం వంటి పద్ధతుల ద్వారా వేల సంఖ్యలో సింగరేణి కొలువుల్లో చేరారు. ఆ కాలంలో గని ప్రమాదాలు ఎక్కువగా జరిగేవి. దీంతో చాలా మంది పని చేసేందుకు మొగ్గు చూపేవారు కాదు. అయితే, ఎంప్లాయ్?మెంట్ కార్డు ఉన్నవారికి డబ్బు చెల్లించి ఇతరులు దాన్ని వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ఆ కార్డులోని పేరు మీదనే చాలా మంది గనిలో ఉద్యోగాల్లోకెక్కారు. దీనికి తోడు అప్పుడు జీఎంల స్థాయిలో ఉద్యోగ నియామకం ఉండటం వల్ల డబ్బులు తీసుకొని వారికి తెలిసిన వారిని, బంధువులను నియమించారు. ఈ విధంగా కార్డులోని మారు పేర్లతో చేరినవారు ఉద్యోగంలో కొనసాగినంత వరకూ అదే పేరుతోనే పని చేశారు.2002 నాటి ఓటరు జాబితా కోసం : సాధారణంగా కోల్?బెల్ట్?లో ఒక చోటు నుంచి మరో ప్రాంతానికి బదిలీలు జరుగుతుంటాయి. ఇలా చాలా మంది అధికారులు, శ్రామికులు ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు ట్రాన్స్?ఫర్? అయ్యారు. ఇప్పుడు వారు 2002 నాటి ఓటరు జాబితా ఎక్కడ దొరుకుతుందో తెలియక ఎంతో అవస్థ పడుతున్నారు. చదువుకున్నవారితో పాటు విద్యావంతులైన పిల్లల సహాయం ద్వారా పలువురు 2002 నాటి జాబితాను ఆన్?లైన్?లో పొందగలిగారు. అయినా చాలా మందికి సర్ సమాచారం అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరునామా మారిన వారి వివరాలు బీఎల్?ఓలకు తెలియక ఆచూకీ కోసం వారు ఇబ్బంది పడుతున్నారు.'అసలు పేరు రాసే అవకాశం లేదు' : కరోనా సమయంలో రమణయ్య (పేరు మార్చాం) అనే ఓ విశ్రాంత ఉద్యోగి చనిపోయారు. ఈయన గతంలో మారు పేరుతో గనిలో ఉద్యోగం చేశారు. ఈయనకు ముగ్గురు కుమారుల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఒకరికి కొలువు ఇప్పించారు. తండ్రి మారు పేరుతో ఉన్న ఇంటిపేరుతోనే కుమారుడు కూడా తన పేరును కొనసాగించి ఉద్యోగంలో చేరాడు. తమ తండ్రి అసలు పేరుతో చెలామణి అవుతున్న మిగితా ఇద్దరు కుమారులకు ఇప్పుడు సమస్యగా ఎదురైంది. 2002 తమ తండ్రి పేరు ప్రకారం ఇప్పుడు సర్ జాబితాలో నింపడానికి పోయిందని వారిద్దరు వాపోతున్నారు.

# బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు

హైదరాబాద్, జులై 16 (: భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్లో ఉన్న సక్సెస్ స్కూల్లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్వర్క్లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు.. (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్



సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే.. ఆటోడ్రైవర్ భరత్ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యం.. విద్యార్థినులను వేధిస్తున్న టీచర్పై నో యాక్షన్.

**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్ పాలనలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతుంది. ఆకతాయిలు మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడుతూ పోలీసుల భయం లేకుండా యధేచ్ఛగా తప్పించుకు తిరుగుతున్నారు. మరోవైపు పోలీసులు కూడా ఫిర్యాదులు నమోదైనా నిందితులపై నిఘా పెట్టడంలో, వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇటీవలే షాబాద్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపి న విషయం తెలిసిందే. పోక్సో నిందితుడు రాజ్కుమార్కు అరెస్ట్ చేయకుండా వదిలేసి షాబాద్ హత్యల ఘటనకు కారణమైన పోలీస ుల నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తు విమర్శలు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీసుల నిర్లక్ష్యంతో పోక్సో కేసు నిందితుడు బాధిత బాలికను ఎత్తుకెళ్లాడు. ఈ ఘటనలు మరువక ముందే తాజాగా హైదరాబాద్ --



తిలక్నగర్లోని శ్రీ విద్యా పాఠశాలలో మాథ్స్ టీచర్ రవితేజ విద్యార్థినులను అసభ్యంగా వేధిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు టీచర్పై ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదైనా ఇప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ఘటనపై పోలీసులను అడిగితే మాకు వేరే పనులు ఉండవా..

# నొప్పులు వచ్చినా వైద్యులు రాకపోవడంతో.. నిల్చున్న చోటే ప్రసవించిన గర్భిణీ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని పాలకులు చెప్తున్న మాటలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా నీరుగారుతున్నాయో చెప్పడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. ఇక్కడి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యుల బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరింది. కాన్పు కోసం వచ్చిన ఒక గర్భిణిని చేర్చుకుని తక్షణ చికిత్స అందించడంలో అక్కడి డ్యూటీ డాక్టర్లు, నర్సులు ఘోరంగా విఫలం అయ్యారు. ఆమె పురిటి నొప్పులతో తీవ్రంగా బాధ పడుతున్నా పట్టించుకోలేదు. దీంతో నిల్చున్న చోటే సదరు గర్భిణీ ప్రసవించింది. పుడుతు ండగానే బిడ్డ కింద పడిపోవడంతో.. తీవ్ర గాయాలపాలైంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తీవ్రమైన ప్రసవ నొప్పులతో బాధ పడుతున్న గర్భిణిని డెలివరీ నిమిత్తం మాతా శిశు సంరక్షణ కేంద్రానికి



తీసుకొచ్చారు. ఆమె నొప్పులతో విలవిల్లాడుతున్నా. అత్యవసరంగా లేబర్ వార్డుకు తరలించాల్సిన వైద్యులు ఆ గర్భిణిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సమయం గడుస్తున్న కొద్దీ నొప్పులు మరింత తీవ్రం కావడంతో.. ఆసుపత్రి ప్రాంగణంలోనే నిలబడి ఉన్న సదరు మహిళ అలా నిలబడే పండంటి బిడ్డకు జన్మను ఇచ్చింది. ఈ ప్రక్రియలో నవజాత శిశువు నిలబడి ఉన్న ఎత్తు నుంచి నేరుగా గట్టి నేలపై పడిపోయింది. దీనితో పసికందు తలకు, శరీరానికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.

# వివాహేతర బంధంలో కొత్తరకం ట్విస్ట్ - వేరొక మహిళతో స్నేహం చేస్తోందని ప్రియురాలి హత్య

**హుజూరాబాద్:** భర్త మరణంతో ఒంటరైన మహిళ ఓ మనిషిని నమ్మింది. అతనే సర్వస్వమనుకుని సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి అయినవారికి దూరం గా వేరొక ఊరిలో కాపురం పెట్టారు. అక్కడ ఆమెకు వేరొక మహిళతో పరిచయం ఏర్పడి ంది. పరిచయం కాస్త స్నేహంగా మారి తన కష్టసుఖాలు పంచుకునేంతా బలపడింది. అదే ఆ మహిళపాలిట శాపంగా మారింది. చివరకు స్నేహితురాలి ఇంట్లోని బావిలో శవంగా తేలింది. అసలేం జరిగిందంటే : హుజూరాబాద్ ఏసీపీ మాధవి కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్లోని ఓ ఇంట్లోని బావిలో ఈ నెల 11న ఓ మృతదేహం బయటపడింది. మామిండ్లవాడకు చెందిన ముత్తోజు భాగ్య అనే మహిళ తన ఇంటి ఆవరణలోని బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. వారు వచ్చి బావిలోంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతురాలు స్థానికంగా




నివాసముండే చింత సునీతగా గుర్తించారు. మృతురాలి మెడకు చీరతో ఉరివేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ముఖం, పెదాలపై గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు.వేరొక మహిళతో స్నేహం చేస్తోందని : పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన 35 ఏళ్ల చింత సునీత, కుమార్ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు సంతానమున్నారు. ఐదేళ్ల కిందట కుమార్ మృతిచెందాడు. అప్పటి నుంచి సునీత మోతె కిరణ్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి హుజూరాబాద్లోని మామిండ్లవా డలో నివాసముంటున్నారు. సునీతకు తన ఇంటి పక్కనే ఉండే భాగ్య అనే మహిళతో పరిచయమై మంచి స్నేహితులుగా మారారు. తన కష్టసుఖాలన్నీ సునీత భాగ్యతో చెప్పుకునేది. భాగ్య, సునీతల మధ్య బలపడిన స్నేహం కిరణ్కు ఏమాత్రం నచ్చలేదు. తనతో మాట్లాడొద్దంటూ పలుమార్లు సునీతను హెచ్చరించాడు. ప్రియురాలిని హతమార్చి, బావిలో పడేసి : కొన్నాళ్లకు కిరణ్, సునీతల మధ్య సఖ్యత లోపించింది. దీంతో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కిరణ్ను కాదని సునీత భాగ్య ఇంట్లో తలదాచుకునేది. ఇది కిరణ్కు మరింత కోపం తెప్పించింది. ఈ నెల 10న కిరణ్, సునీత ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. భాగ్యతో స్నేహం చేయడం మానుకోవాలంటూ మరోసారి గొడవపడిన కిరణ్ సునీతను తీవ్రంగా కొట్టి గొంతునులిమి చంపాడు. కేసును భాగ్యపై నెట్టేందుకు ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని భాగ్య ఇంటి ఆవరణలోని బావిలో పడేశాడు."భాగ్య ఇంటికి వెళ్లొద్దని ప్రియుడు వారించినా సునీత వెళ్లడంతో పాటు, ఆమె కుమారుడికి రూ.10 వేల నగదును కూడా అప్పు ఇచ్చింది. ఆ విషయంలో ఇంట్లో గొడవలు జరిగాయి. సునీత ఎదురుతిరుగుతుంటే, తన మాట వినడం లేదనే ఉద్దేశంతో ఆమెను చంపాలని పథకం రచించాడు. ఈనెల 10 తేదీన వారిద్దరూ ఆల్కహాల్ తీసుకున్నారు. భోజనం తర్వాత ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. సునీత నిద్రిస్తున్న క్రమంలో ఆమె గొంతుకు ఉరిపెట్టి చంపేశాడు. అనంతరం ప్రియురాలి మృతదేహాన్ని భాగ్య ఇంట్లోని బావిలో పడేశాడు"

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి



**అమరావతి, జూలై 16 :** పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవిత్రమైన జగన్నాథ రథయాత్ర సందర్భంగా.. జగన్నాథస్వామి, బలభద్రస్వామి, సుభద్రాదేవిలకు భక్తిపూర్వకంగా నమస్కరి స్తున్నానని పేర్కొన్నారు. రథయాత్ర అనేది విశ్వాసం, భక్తి, దేవునికి, భక్తులకు మధ్య ఉన్న శాశ్వత అనుబంధానికి సంబంధించిన ఓ దివ్యమైన వేడుక అని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూ టీ సీఎం పోస్టు పెట్టారు. పవిత్ర రథాలు ముందుకు సాగుతుండగా, జగన్నాథస్వామి ఆశీస్సులు ప్రతి హృదయానికి శాంతిని, ప్రతి కుటుంబానికి బలాన్ని, ప్రతి జీవితానికి ఆశను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ స్వామి మనల్ని ధర్మమార్గంలో నడిపించి, మన ఇళ్లను సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో నింపాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. అలాగే వినమ్రత, భక్తితో సమాజానికి సేవ చేసే జ్ఞానాన్ని, ధైర్యాన్ని మనకు ప్రసాదించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ శుభదినాన, జగన్నాథస్వామి దివ్య అనుగ్రహం మన జీవితాల్లో వెలుగులు నింపి, శాంతి, ఐక్యత, బలంతో కూడిన భవిష్యత్తు వైపు మనల్ని నడిపించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర - కేంద్ర నిధుల సాధనే లక్ష్యంగా పర్యటన

**రాజమహేంద్రవరం:** బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర ప్రారంభమైయ్యింది. ప్రాజెక్టు నిర్మాణ స్థితిగతులు, పర్యాటక విభాగం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకురావడమే ధ్యేయంగా రాష్ట్ర బీజేపీ నేతలు రాజమహేంద్రవరం నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర చేపట్టారు. రాజమహేంద్రవరం నుంచి ప్రారం భమైన ఈ యాత్ర తొర్రేడు-సీతానగరం-పురుషోత్తపట్నం మీదుగా ప్రాజెక్టు వైపు సాగుతోంది. వెయ్యి మందితో కూడిన కమల దళం కార్లతో పోలవరం ప్రాజెక్టు వద్దకు ర్యాలీగా వెళ్తున్నారు. ఈ భారీ ర్యాలీని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జెండా ఊపి ప్రారంబించారు. యాత్రలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ సర్కారు పోలవరం ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేస్తే సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన ప్రధాని మోదీ సత్వరం పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. త్వరలో పోలవరం కుడి కాలువకు నీరు సైతం విడుదల చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్రం నిధులు, ముంపు మండలాలను ఏపీలో కలుపుతూ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టును నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు 80 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి. పోలవరం కుడికాల్వ ద్వారా త్వరలో నీటి విడుదలకు ఏర్పాట్లు. ప్రాజెక్టు అభివృద్ధిని పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకే బీజేపీ నేతల పర్యటన. భవిష్యత్తులో పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు" - మాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం: పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రం నిధులిస్తే గత సర్కారు వినియోగించకుండా, పక్కదారి పట్టించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రాజెక్టు వేగంగా పూర్తవుతుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది ప్రధాని మోదీనే. పూర్తి కేంద్ర నిధులతో నిర్మించేలా ప్రధాని చర్యలు తీసుకున్నారు. ప్రాజెక్టు కోసం ఇప్పటికే కేంద్రం రూ. 20,750 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా ఎన్ని నిధులైనా కేంద్రం మంజూరు చేస్తుంది. పోలవరం ప్రాజెక్టును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా ఖర్చు చేయకుండా నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. రాయలసీమ వాసుల ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా




# 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం - ఇక స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, క్యాడర్ల వర్గీకరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రత్యక్ష నియామకాల నియంత్రణ, స్థానిక క్యాడర్ల వ్యవస్థీకరణ కోసం రూపొందించిన 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం చుట్టింది. పలు శాఖల్లోని పోస్టులను జిల్లా, జోనల్, మల్టీ జోనల్ క్యాడర్లుగా వర్గీకరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1975 నాటి పాత ఉత్తర్వుల స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనల ఆధారంగా ఈ క్యాడర్ విభజన చేపట్టారు. కొత్త జోన్లు, స్థానికులకే పెద్దపీట : కొత్త రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని శాఖల్లోనూ ఈ క్యాడంర్లను వ్యవస్థీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలు ఇచ్చిన జాబితాలకు అనుగుణంగా సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రత్యక్ష నియామకాల్లో స్థానిక అభ్యర్థులకు ఏకంగా 95 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. మిగతా 5 శాతం పోస్టులను మాత్రమే స్థానికేతర (ఓపెన్) కోటా కింద భర్తీ చేస్తారు. నియామకాలు, పదోన్నతులు, సీనియారిటీ, బదిలీలకు జిల్లా, జోన్, మల్టీ జోన్లను వేర్వేరు స్వతంత్ర యూనిట్లుగా పరిగణిస్తారు. ఉదాహరణకు, గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయులను గ్రేడ్-2 జోనల్ క్యాడర్‌గా నిర్ణయించారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టును మాత్రం అన్ని శాఖల్లోనూ జిల్లా క్యాడర్ పోస్టుగా పేర్కొన్నారు. ఆ మినహాయింపులు, ఆంక్షలు : కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం ఈ స్థానిక క్యాడర్ వర్గీకరణ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఏపీ సచివాలయం, విభాగాధిపతుల (హెచ్ఓడీ) కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, రాష్ట్రస్థాయి సంస్థలు, రాజధాని ప్రాంత పరిధిలోని పోలీసు కమిషనరేట్ పోస్టులకు ఇది వర్తించదు. ఈ క్యాడర్ల వారీగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు రాష్ట్రంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల ఉన్నతీకరణ, ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, డిప్యుటేషన్లపై ప్రభుత్వం పూర్తి నిషేధం విధించింది. కొత్త జిల్లాలకు కేటాయింపులు ఇలా : క్యాడర్ విభజన పూర్తయిన తర్వాత సిబ్బందిని కొత్త, పాత జిల్లాల మధ్య కేటాయిస్తారు. కొత్తగా ప్రకటించిన మార్కాపురం, పోలవరం జిల్లాలు ఇంకా రాష్ట్రపతి ఉత్తర్వుల షెడ్యూల్‌లో చేరలేదు. అధికారికంగా చేర్చేవరకు ఆ జిల్లాలకు కూడా పోస్టులను తాత్కాలికంగా కేటాయిస్తారు. ఆయా శాఖలకు మంజూరైన మొత్తం పోస్టులను 'క్యాడర్ స్ట్రెంత్'గా పరిగణిస్తారు. ప్రస్తుత ఖాళీలను మినహాయించి, మిగతా వారిని వర్కింగ్ క్యాడర్‌గా గుర్తిస్తారు. డిప్యుటేషన్, సెలవు, శిక్షణ, సస్పెన్షన్‌లో ఉన్న వారిని కూడా పని చేస్తున్న ఉద్యోగులుగానే పరిగణిస్తారు. ఉద్యోగుల సీనియారిటీ జాబితాలను రూపొందించి, కొత్త జిల్లాలకు వారి నుంచి ఐచ్ఛికాలు తీసుకుంటారు. కమిటీల ఏర్పాటు : ఉద్యోగులను పాత, కొత్త జిల్లాల మధ్య పారదర్శకంగా కేటాయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. కొత్త జిల్లా కలెక్టర్ కో-ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆయా విభాగాల ఉమ్మడి జిల్లా అధికారి కన్వీనర్‌గా, కొత్త జిల్లా అధికారి కో-కన్వీనర్‌గా, కొత్త, పాత జిల్లాల రెవెన్యూ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఆయా విభాగాధిపతులు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జోన్ పరిధిలోని ఉమ్మడి, కొత్త జిల్లాలకు చెందిన జిల్లా స్థాయి శాఖాధిపతులు సభ్యులుగా ఉంటారు. విభాగాధిపతి నామినేట్ చేసిన జోనల్ హెడ్ గానీ, సంబంధిత విభాగం అధికారి గానీ కన్వీనర్‌గా బాధ్యతలు చూస్తారు. రాష్ట్ర సచివాలయం పరిధిలో ప్రభుత్వ కార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు. కార్యదర్శి నామినేట్ చేసిన అధికారి సభ్యుడిగా, విభాగాధిపతి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కీలక గడువులు : కొత్త, పాత జిల్లాల మధ్య ఉద్యోగుల విభజన ప్రక్రియను ఆగస్టు 5 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విభజన పూర్తయిన తర్వాత స్పౌజ్ (భార్యాభర్తల) కేటగిరికి సంబంధించి బదిలీల దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ ఆగస్టు 12 లోపు పరిష్కరించేలా ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది.




# లక్షలాది మంది ఉపాధి దెబ్బతీసేందుకే జగన్ కుట్రలు



**అమరావతి, జూలై 16:** ఆక్వా రంగంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని కోరుకుంటున్నారని, తద్వారా ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లు ఎప్పటికప్పుడు మారుతూ దేశీయ మార్కెట్‌పై చూపే గణనీయమైన ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని యనమల ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసి.. ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్‌దేనని యనమల దుయ్యబట్టారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో ఆక్వా రంగానికి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు, రాయితీలను తొలగించడం ద్వారా ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లు వృద్ధి చెందుతున్నప్పటికీ రాష్ట్రంలో ఆక్వా రంగం ఎందుకు భారీగా క్షీణించిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అడ్డంకిగా మా రకుండా, బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడిగా వ్యవహరించాలని యనమల హితవు పలికారు.

# పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్ నజీర్

**హైదరాబాద్, జూలై 16 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భుజం నొప్పితో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కుడి భుజానికి (రొటేటర్ కఫ్) శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. సర్జరీ అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో పవన్ విశాంత్రి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ (గురువారం) పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై గవర్నర్ ఆరా తీశారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. అలాగే, పవన్ స్వగృహంలోని లైబ్రరీని గవర్నర్ నజీర్ సందర్శించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. రచయితలు, స్కాలర్స్, పబ్లిక్ పాలసీ నిపుణుల పుస్తకాలపై చర్చించారు. పవన్ అభ్యర్థనపై ఓ పుస్తకంపై గవర్నర్ ఆటోగ్రాఫ్ చేశారు. ఆప్యాయంగా వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.



# నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

**అమరావతి, జూలై 16:** నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తు న్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రతిష్ఠాత్మక ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరినట్టు తెలిపారు. ప్రధాని తేదీ ఖరారైన వెంటనే నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉత్తరాంధ్రుల ఎన్నో ఏళ్ల కల భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం. సుమారు రూ. 4750 కోట్లతో 2203 ఎకరాలు ఎకరాల్లో దీనిని నిర్మించారు. బోయింగ్ విమానాలు ఎయిర్ బస్, బోయింగ్ విమానాలు సులభంగా ల్యాండయ్యేలా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ - 1 రన్‌వే నిర్మించారు. ఐదు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25,000ల టన్నుల సరకు రవాణా టెర్మినల్ నిర్మాణం చేపట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తైంది. ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌లా పర్యాటకం సహా పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ ఛేంజర్‌గా మారనుంది. జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయంపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించింది. విమానాశ్రయ టెర్మినల్ సీలింగ్ సంప్రదాయ ముగ్గుల థీమ్‌తో అలరిస్తోంది. దీనికి అనుబంధంగా హోటళ్లు, కమర్షియల్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీ అభివృద్ధి చేశారు. విశాఖ నుంచి విమానాశ్ర యానికి అనుసంధానంగా చేపట్టిన ఏడు రోడ్లలో ఐదు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.: తొలి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది విస్తరణ, రెండో దశలో 1.2 కోట్లకు మూడో దశలో పూర్తి స్థాయి అభివృద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయిమరోవైపు ఇటీవలే భోగాపురం ఎయిర్‌పోర్ట్?కు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. ఇమిగ్రేషన్, విదేశీయు ల చట్టం-2025 పరిధిలోకి ఈ విమాన శ్రయాన్ని చేర్చింది. ఈ మేరకు కేంద్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ గుర్తింపు పొందింది.




# పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించబోం

**విజయనగరం, జూలై 16 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత= తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (గురువారం) విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ హయాంలో ఒక్క మత్స్యకారుడిని పట్టించుకోలేదు.. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. పోలీసుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు..జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారంయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.



# ఏపీలో సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభం




**అమరావతి, జూలై 16 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



# నా ఫోటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్



బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.

--------------

# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న


## రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల




ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహాప్రభు జగన్నాథ్ విడుదలపై స్టే

### నేడు విచారించనున్న సుప్రీం కోర్టు




ఎ లీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

# నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే : అఖిల్

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.

----------



# డబ్బుల కోసమే సినిమాల్లోకి వచ్చా..

### ఒకప్పుడు కూలీ పని కూడా చేశా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా, కేవలం తన అద్భుత నటనతో 'మక్కల్ సెల్వన్' (ప్రజల నటుడు)గా ఎదిగిన విజయ్ సేతుపతి.. తమిళ, తెలుగు ప్రేక్షకులలో సంపాదించుకున్న గుర్తింపు ప్రత్యేకమైనది. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి కష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి పంచుకున్న విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి."చిన్నప్పుడు మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేది. మా నాన్న మా కోసమే చాలా అప్పులు చేశారు. అవి తీర్చలేక సతమతమయ్యేవాళ్లం. కొన్నిసార్లు అప్పులవాళ్లు మా ఇంటిపైకి గొడవకు వచ్చేవారు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని" అని సేతుపతి గుర్తుచేసుకున్నారు.ఎన్ని కష్టాలున్నా ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు నాన్న బుల్లెట్ బండిపై వస్తూ ఫ్రైడ్ రైస్ తెచ్చేవారని, కుటుంబమంతా కలిసి దాన్ని పంచుకుని తినే ఆ క్షణాలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని చెప్పారు. నటుడు అవ్వాలనేది విజయ్ సేతుపతి లక్ష్యం కాదట. కేవలం కుటుంబ బాధ్యతలు, డబ్బుల కోసమే ఆయన రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సినిమాల్లోకి రాకముందు ఆయన స్కూల్ రోజుల్లో కూలీ పనికి వెళ్లారు. ఆ తర్వాత రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత దుబాయ్ వెళ్ళి అక్కడ అకౌంటెంట్‌గానూ ఉద్యోగం చేశారు.దుబాయ్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత నాటక రంగానికి చెందినవారితో ఏర్పడిన పరిచయమే విజయ్ సేతుపతి జీవితాన్ని మలుపు తిప్పింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ.. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత 'సూదు కవ్వమ్', 'విక్రమ్ వేద', 'పిజ్జా', 'మహారాజా' వంటి విలక్షణమైన చిత్రాలతో స్టార్ హీరోగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# కష్టాలు లేనిది ఎవరికి?

### : నటుడు 'శుభలేఖ' సుధాకర్



'శుభలేఖ' సుధాకర్ .. విభిన్నమైన పాత్రలకు కెరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తారు. ఇటు సినిమాలలోను .. అటు సీరియల్స్ లోను ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించి మెప్పించినవారాయన. తాజాగా ' సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మొదటి నుంచి కూడా నటన అంటే చాలా ఇష్టంగా ఉండేది. అదే నన్ను సినిమాల వైపుకు నడిపించింది. 'శివ' సినిమా తరువాత చాలా గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో నేను చాలా ఇబ్బందిపడ్డాను. ఏం చేయాలో .. ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి అది" అని అన్నారు."జీవితంలో కష్టాలు లేనివారంటూ ఎవరూ ఉండరు. ఎవరికి ఉండవలసిన కష్టాలు వారికి ఉంటూనే ఉంటాయి. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డాను. అందువలన నాకు ఆకలి బాధ తెలుసు. ఎవరైనా ఆకలి అంటే.. సాయం చేయకుండా ఉండలేను. అలా ఎంతోమందికి సాయం చేసినవాడిని నేను. అయితే కొంతమంది దానిని అవకాశంగా తీసుకుంటున్నారని గ్రహించిన తరువాత, అవసరం ఏమిటనేది తెలుసుకున్న తరువాతనే సాయం చేయడం మొదలుపెట్టాను" అని చెప్పారు. 'ఒకానొక సమయంలో సినిమాలలో పూర్తిగా అవకాశాలు తగ్గినప్పుడు టీవీ సీరియల్స్ నాకు అన్నం పెట్టాయి. అందువలన నేను వాటితోనే బిజీ అయ్యాను. ఈ మధ్య కాలంలో మళ్లీ సినిమాలలో మంచి వేషాలు పడుతున్నాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది. టీవీ .. సినిమా అనే వాటిని నేను వేరుగా చూడను. నటుడిగా ముందుకు వెళుతున్నానా లేదా అనేది మాత్రమే చూస్తాను. నేను భగవంతుడిని బలంగా నమ్ముతాను. మన ప్రయత్నం మంచిదైతే .. అందులో నిజాయితీ ఉంటే ఆయన సాయం తప్పకుండా అందుతుంది" అని అన్నారు.